పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

అప్పుడు వారు
ఫరో యొద్దనుండి
తిరిగివెళ్ళారు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Lyn Doerksen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



తన ప్రజలను విడిచిపెట్టమని దేవుడు మోషే ద్వారా ఫరోకు ఆజ్ఞాపించాడు. కాని ఫరో దేవునికి లోబడలేదు. అంతమాత్రమే గాక అతడు మోషే, అహరోనులపై కోపించాడు.



“ఇశ్రాయేలీయులను మరింతగా శ్రమపెట్టండి” అని ఫరో తన సేవకులకు ఆజ్ఞాపించాడు. ఇప్పుడు ఇశ్రాయేలీయులు గొప్ప దురవస్థలో పడ్డారు.

“ఇకమీదట మీకు గడ్డి యియ్యబడదు, కాని యిటుకల లెక్క ఏమాత్రము తక్కువ కాకూడదు” అని ఫరో ఇశ్రాయేలీయులను ఆజ్ఞాపించాడు.



గడ్డినికూర్చుపని ఆలస్యం అయినందుకు ఫరో సేవకులు ఇశ్రాయేలీయులలో కొందరిని కొట్టారు.



తమకు కలిగిన శ్రమకు ఇశ్రాయేలీయులు మోషే, అహరోనులను నిందించారు. అప్పుడు మోషే దేవుని యొద్దకు వెళ్ళి "నీవు నీ ప్రజలను విడిపించలేదు" అని ప్రార్థించాడు.

అందుకు దేవుడు "నేను నాప్రజలను ఐగుప్తులోనుండి విడిపిస్తాను" అని మోషేతో అన్నాడు.

దేవుడు మోషే,
అహరోనులను మరలా ఫరో
వద్దకు పంపించాడు. ఫరో
మోషే, అహరోనులతో–
మీ శక్తిని చూపుటకు
ఒక మహత్కార్యాన్ని
చూపించండి అని
అడిగాడు.

అప్పుడు అహరోను
తన కఱ్ఱను పడవేయగానే
అది సర్పముగా
మారింది.



ఫరో తన మంత్రజ్ఞులను పిలిపించాడు. వారుకూడా తమ మంత్రములచేత అలాగే చేశారు. వారిలో ప్రతిఒక్కడు తన కఱ్ఱను పడవేయగానే అది సర్పముగా మారింది గాని అహరోను కఱ్ఱ వారి కఱ్ఱలన్నింటిని మింగివేసింది. అయినను ఫరో ఇశ్రాయేలీయులను వెళ్ళనివ్వలేదు.

మరుసటి ఉదయం మోషే, అహరోనులు ఫరోను నది దగ్గర కలుసుకున్నారు. అహరోను తన కఱ్ఱను నీళ్ళపై చాపగా నదిలోని నీరంతయు రక్తముగా మారింది. చేపలన్నియు చనిపోయాయి. ప్రజలు ఆ నీటిని త్రాగలేకపోయారు.

అయితే ఫరో ఇంకనూ తన హృదయమును కఠినపరచుకొని ఇశ్రాయేలీయులను వెళ్ళనివ్వలేదు.

మరొకసారి మోషే ఫరోతో “నా ప్రజలను పోనిమ్ము” అని అనగా ఫరో తిరస్కరించాడు. దేవుడు మరియొక తెగులును ఐగుప్తుపై పంపాడు. కప్పలు ఐగుప్తు దేశము మొత్తమును కప్పివేశాయి. ఐగుప్తులోని ప్రతి యింటిలోను, పడకగదులలోనికి, పిండి పిసుకు తొట్లలోనికికూడా వచ్చాయి.

“కప్పలు తొలగిపోవులాగున నాగురించి ప్రార్థించండి”

“నేను నీ ప్రజలను వెళ్ళనిస్తాను” అని ఫరో వేడుకొన్నాడు.

మోషే ప్రార్థించగా కప్పలు తొలగిపోయాయి. కప్పలు తొలగిపోగానే ఫరో తన హృదయమును కఠినపరచుకొని ఇశ్రాయేలీయులను వెళ్ళనివ్వలేదు.

అప్పుడు దేవుడు పేలను ఐగుప్తుపై పంపాడు. ఈ పేలు వచ్చి ఐగుప్తువారందరిని బహుగా బాధించాయి. అయినను ఫరో దేవునికి లోబడలేదు.

తరువాత దేవుడు బాధాకరమైన తెగులును ఐగుప్తుపై పంపాడు. అవి వచ్చి ఐగుప్తులోని పశువులన్నింటిని చంపివేశాయి. మనుష్యులమీద పొక్కులను, దద్దురులను అవి కలిగించాయి. అయినను ఫరో తన హృదయమును కఠినపరచుకున్నాడు.

ఈ తెగులు తర్వాత
దేవుడు మిడతలను
ఐగుప్తుపైకి పంపించాడు.
ఆ మిడతలు ప్రతి పచ్చని
చెట్టును తినివేసాయి.

దేవుడు ఐగుప్తు మీద
మూడుదినాలు
గాఢాంధకారమును
కలుగజేసాడు. అయినను
ఫరో తన హృదయమును
కఠినపరచుకొని
ఇశ్రాయేలీయులను
వెళ్ళనీయలేదు.

దేవుడు మోషేతో– ఫరో మీదకు ఈ మధ్యరాత్రి నేను భయంకరమైన తెగులును రప్పించబోతున్నాను. ఐగుప్తులో ఫరో తొలిపిల్ల మొదలుకొని జంతువులలో తొలిపిల్లలన్నియు చనిపోతాయి. కాని ఇశ్రాయేలీయులు గొఱ్ఱెపిల్ల రక్తమును ద్వారబంధముల యొద్ద చల్లిన యెడల సంహారదూత ఆ తలుపును దాటిపోతాడు అని చెప్పాడు.





మధ్యరాత్రి వేళ ఐగుప్తులో
మహాఘోష పుట్టింది.
ఐగుప్తులో తొలిచూలు
పిల్లలందరూ
చనిపోయారు.



“మీరు చెప్పినట్లే వెళ్ళిపోయి మీ దేవుని సేవించండి” అని ఫరో మోషేతో అన్నాడు. ఇశ్రాయేలీయులందరూ ఐగుప్తును విడిచి బయలుదేరారు.



సంహారదూత ఇశ్రాయేలీయుల ఇళ్ళను దాటుకొని ఐగుప్తు వారందరిని చంపిన సందర్భమును జ్ఞాపకము చేసికొనుటకు వారు పస్కాను ఆచరించాలని దేవుడు మోషేకు చెప్పాడు.



430 సంవత్సరములు గతించిన తరువాత
దేవుని ప్రజలు బానిసత్వం నుండి విడిపించబడ్డారు.
దేవుడు పగటివేళ మేఘస్తంభముగాను రాత్రివేళ అగ్నిస్తంభముగాను
ఉండి వారిని నడిపించాడు.

కాని ఫరో మరలా
తన హృదయమును
కఠినపరచుకొని
ఇశ్రాయేలీయులను
పట్టుకొనుటకై వారిని
తరిమాడు. ఇప్పుడు
ఇశ్రాయేలీయులు
అరణ్యములో కొండలకు
మరియు సముద్రమునకు
మధ్యలో
చిక్కుబడ్డారు.

“దేవుడు మీ పక్షమున యుద్ధము చేస్తాడు”
అని మోషే ప్రజలతో చెప్పాడు. అతడు సముద్రము
వద్దకు వెళ్ళి తన చేతులను చాపాడు.



ఒక గొప్ప అద్భుతం జరిగింది. దేవుడు సముద్రమును రెండుగా చీల్చాడు. ఆయన ప్రజలు ఆరిన నేలపై సముద్రమును దాటారు.

ఫరో సైన్యము వారిని తరుముచు పట్టుకొనుటకై సముద్రము మధ్యలోనికి రాగా దేవుడు ఫరో సైన్యమంతటిని, ఐగుప్తీయులందరినీ సముద్రములో ముంచివేసాడు. ఇశ్రాయేలీయుల దేవుడు సర్వశక్తిమంతడైన దేవుడని ఫరో తెలుసుకున్నాడు.



అప్పుడు వారు ఫరో యొద్దనుండి తిరిగివెళ్ళారు

ఈ కథను మనము బైబిలులో

నిర్గమకాండము 4-15 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.